
# నవభూమి

## జిల్లా అనుబంధం

28 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in



### మహనీయుల జీవితాల నుంచి విలువలను

# యువత నేర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం,నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 27:** మహనీయుల జీవితాల నుంచి వారు పాటించిన విలువలను యువత నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సమాజంలో ఆశించిన మార్పు కోసం, ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం పాటుపడిన మహానీయులలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని తెలిపారు. వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చి కూడా గొప్ప ఆలోచనతో కొండా లక్ష్మణ్ బాపూజీ పని చేశారని అన్నారు. సమాజంలో ఆశించిన మార్పు తీసుకుని రావాలంటే గట్టి ఆలోచన, మంచి మనసు కావాలని అన్నారు. ప్రతి సంవత్సరం మహనీయుల జయంతి వేడుకల నిర్వహణ ద్వారా యువకులు వారి జీవితం నుంచి చాలా నేర్చుకోవాలని అన్నారు. మనం ఆశించిన మార్పు కోసం ఎన్ని కష్టాలు వచ్చినా దృఢంగా ఉండి సాధించాలని చేసి చూపించిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తన జీవితంలో క్విట్ ఇండియా పోరాటం, హైదరాబాద్ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడారని, ఇది ఆయన జీవితం నుంచి మనం నేర్చుకోవాల్సిన గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. 40 సంవత్సరాల పాటు ఎన్ని కష్టాలు వచ్చినా పోరాటాన్ని కొండా లక్ష్మణ్ బాపూజీ విడిచి పెట్టలేదని, ఆయన జీవితం నుంచి నేటి యువత ఓపికను నేర్చుకోవాలని అన్నారు. జీవితంలో విజయం మనకు ఒక రోజు, రెండు రోజుల్లో రాదని, ఓపికతో కష్టపడి సాధించిన ఫలితాలే శాశ్వతంగా నిలిచిపోతాయని కలెక్టర్ తెలిపారు. మహనీయులు అందించిన విలువలు ప్రతి రోజు స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజలి మాట్లాడుతూ, ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వంటి వెనుకబడిన ప్రాంతం నుండి వచ్చిన కొండా లక్ష్మణ్ బాపూజి చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారని, తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జీవితాంతం చిత్తశుద్ధితో పోరాటం సాగించారని, ఆ లక్షణాన్ని మనమంతా నేర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్‌లి మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం తన ఇంటిని, ఆస్తులను ధారాదత్తం చేశారని, ఆ



మహనీయుని స్మరించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస బాబు, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు అమరగాని వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాటి శ్రీనివాస్, ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెండెం జనార్ధన్, బండారు శ్రీను, బీసీ సంఘం అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తి, ఉద్యోగ విభాగం అధ్యక్షులు రచ్చ శ్రీను, రిటైర్డ్ ఉద్యోగ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, పిల్లల మర్రి కొండలరావు, జిల్లా కోశాధికారి గుడ్ల వీరభద్రం, జిల్లా ఉపాధ్యక్షులు గుడ్ల శ్రీను, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు టి. సంపత్ కుమార్, చందా వీరభద్రం, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఇందుమూరి సంధ్యారాణి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.





### గ్లోబల్ సిటీకి పెట్టుబడులకు

# ఆహ్వానం



- అమెరికన్ కంపెనీలతో కలిసి తెలంగాణ వ్యాపార బంధాలు మరింత బలోపేతం..పెట్టుబడులకు తెలంగాణ అనుకూలం
- నిలకడతో కూడిన అభివృద్ధికి బాటలు వేద్దాం..పెట్టుబడులతో రండి
- పారిశ్రామిక వేత్తలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు





**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పునరుత్పాదక విద్యుత్, వస్తు ఉత్పత్తిలో ఎంతో ముందు చూపుతో పురోగమిస్తున్న తెలంగాణ రాష్ట్రం అమెరికన్ కంపెనీల భాగస్వామ్యాన్ని సహకారాన్ని కోరుతోందని, గ్లోబల్ సిటీ హైదరాబాద్ కు పెట్టుబడులతో తరలిరావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అమెరికన్ కంపెనీలకు పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్ వెగాస్ లో జరుగుతున్న మైన్ ఎక్స్ పో 2024 అంతర్జాతీయ సదస్సులో ఆయన గురువారం నాడు (సెప్టెంబర్ 26) ప్రపంచ వ్యాప్త వ్యాపార దిగ్గజ కంపెనీల ప్రతినిథులు, ప్రముఖ అమెరికన్ కంపెనీల ప్రతినిథుల సమావేశాలలో ఆయన మాట్లాడారు. భారతదేశ ఆర్థిక పురోగతిలో అమెరికన్ కంపెనీలు కీలక పాత్ర పోషించాయని, ముఖ్యంగా తెలంగాణలో దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఫేస్ బుక్, ఆపిల్ సంస్థలు హైదరాబాద్ ను తమ స్వస్థలంగా భావిస్తూ. వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని తద్వారా హైదరాబాద్ గ్లోబల్ ఐటీ కేంద్రంగా, ఇన్నోవేషన్ హబ్ గా రూపుదిద్దుకున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యాపార అనుకూల విధానాలు, నైపుణ్యం గల మానవ వనరులు, చక్కని మౌలిక సదుపాయాలు గల హైదరాబాద్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామం కానున్నదని కనుక అమెరికన్ కంపెనీల వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగంచేసుకొంటూ పెట్టుబడులతో తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రత్యేకతను వివరిస్తూ ఈ మహానగరం టెక్నాలజీ హబ్ గానే కాకుండా ఫార్మాసిటీ రంగంలో గ్లోబల్ లీడర్ గా ఉంటుందన్నారు. కరోనా విపత్కర సమయంలో డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, అరబిందో ఫార్మా, బైలాజికల్-ఇ, భారత్ బయోటెక్ వంటి కంపెనీల ఆవిష్కరణలతో వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్ గా, ఈ నగరం ప్రపంచ ఖ్యాతి గడిచిందన్నారు. ఐటీ అభివృద్ధిలో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ ఆవిష్కరణ జరుగుతోందని, ఇక్కడ ఏ.ఐ.తో నిర్వహించే పరిశ్రమలు, ఏ.ఐ. అభివృద్ధి, స్మార్ట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, గ్రీన్ ఎనర్జీ ఆవిష్కరణలకు పెద్ద పీట వేస్తున్నామని, ఈ విభాగాల్లో ఆసక్తిగల, అనుభవం ఉన్న ప్రపంచవ్యాప్త కంపెనీలకు తెలంగాణ స్వాగతం పలుకుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణలో పెట్టుబడులకు గల అవకాశాలను కూడా వివరించారు. తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూలంగా ఇంధన మరియు పారిశ్రామిక విధానాలు రూపొందించడం జరిగిందని, కొత్త ఆవిష్కరణలకు, ఆర్థికాభివృద్ధికి ముఖ్యంగా పునరుత్పాదక విద్యుత్ అభివృద్ధికి ఎక్కువ అవకాశాలుంటాయన్నారు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న అమెరికన్ కంపెనీలకు ఇక్కడ సానుకూల వాతావరణం, నైపుణ్యం గల మానవ వనరులు, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీని వృద్ధి చేయడానికి, నిలకడగల అభివృద్ధికి దోహదం చేసే సొల్యూషన్స్‌కు ఎక్కువ అవకాశాలు న్నాయన్నారు. హైదరాబాద్‌లో నైపుణ్యత గల మానవ వనరులకు కొదవలేదని, పర్యావరణహిత పునరుత్పాదక ఎనర్జీ, గ్రీన్ టెక్నాలజీలకు, సంబంధిత పరిశ్రమలకు అవకాశం మెండుగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండీ ఎన్. బలరామ్, స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు. మైనెక్స్ ఆస్ట్రేలియాకు చెందిన డోపల్ మేర్ కంపెనీ స్టాల్‌ను సందర్శించారు. ఈ కంపెనీ రూపొందించిన అత్యాధునిక బొగ్గు, ఓవర్ బర్డెన్ రవాణా బెల్టులను, వాటి పనితీరును పరిశీలించారు. సౌత్ ఆఫ్రికా, స్విజర్లాండ్, గ్యాటిమల వంటి దేశాలలో తమ కంపెనీ బెల్టులతో జరుగుతున్న రవాణా ప్రక్రియను స్టాల్ నిర్వాహకులు వివరించారు

# కుల నిర్మూలన అంశాలను పాఠ్యాంశాలుగా చేర్చాలి



**టేకులపల్లి సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి :** మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధ సమాజ్ 152 వ ఆవిర్భావ దినం సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో టేకులపల్లి మండల కేంద్రంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడుతూ, సమాజం ఎంత అభివృద్ధిని సాధిస్తున్నప్పటికి సమాజంలో ఇప్పటికి కుల వివక్షత తీవ్రంగానే ఉన్నది. వేల సంవత్సరాల నుండి అస్పృశ్యత వ్యవస్థని కాపాడుకుంటూ బ్రాహ్మణీయ భావజాల వ్యవస్థ అంటరానితనంని పెంచి పోషిస్తున్నారు. మనుషుల మధ్య కులం పేరుతో తారతమ్యాలను సృష్టించి కొద్ది శాతం ఉన్న కొన్ని కులాలు పెత్తనం చేస్తున్నాయి. వీటికి తోడుగా కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి వివక్షతను మరింతగా పెంచి పోషిస్తుంది. విద్యాలయాల్లో కుల, మత తత్వాలను పెంచి పోషించే విధంగా నూతన విద్యా విధానం పేరుతో విద్యార్థుల బుర్రల్లోకి వారి భావజాలను ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. విద్యాలయాల్లో కావాల్సింది అసమానతలతో కూడిన నూతన విద్యా విధానం కాదని ప్రజలందరూ సమానమే అని బోధించే సమానత్వపు శాస్త్రీయ విద్యా కావాలని అందుకు మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని వారు విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భరత్, నాయకులు చంటి, సాయికుమార్, శ్రీజ, అనుష, రాజేశ్వరి, పూజ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భాస్కర స్కూల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హే సేవా పక్షోత్సవాలు

**ఎర్రుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 27:** దేశవ్యాప్తం గా నిర్వహిస్తున్న స్వచ్ఛత హే సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మీనవోలు శ్రీ భాస్కర మెమోరియల్ స్కూలు కరస్పాండెంట్ బి సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది,విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమమును నిర్వహించారు.విద్యార్థులు పాఠశాల పరిసరాల పరిశుభ్రత,పాఠశాల సమీపంలోని గ్రామ వీధులను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. సమీప పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త తొలగించి,ముళ్ళ కంపలను తొలగించారు. ఎగుడు,దిగుడుగా ఉన్నటువంటి పరిసరాలు సరి చేయడం లాంటివి చేపట్టారు.పరిశుభ్రతపై పౌరులను చైతన్యం పరచడం,నిల్వ ఉన్న మురుగు నీటి వల్ల వచ్చే వ్యాధుల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వరావు మాట్లాడుతూ స్వచ్ఛత పక్షోత్సవాల్లో భాగంగా మొక్కల పెంపకం, పరిసరాల పరిశుభ్రత, మురుగునీటి నిలువలపై అవగాహన కల్పించామని తెలిపారు.అదేవిధంగా మొక్కల పెంపకం గురించి, మొక్కలు పెంచడం వల్ల కలిగే లాభాల గురించి, మొక్కలను నిర్మూలిస్తే భవిష్యత్తులో కలిగే నష్టాలను వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ సూర్యనారాయణ,డైరెక్టర్ శ్రీ వేంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, సహాయకులు బాజీ,ఉపాధ్యాయులు గిరిబాబు,షేక్ ఒలిషా పాల్గొన్నారు





# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

- కొండ లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు చిరస్మరణీయం
- తహసిల్దార్ రాఘవరెడ్డి, సిఐ సతీష్ కుమార్







**మణుగూరు సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమితి సింగారం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ముందు ఏర్పాటుచేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదులుగా మణుగూరు ఎమ్మార్వో , రాఘవరెడ్డి, సిఐ సతీష్ కుమార్, ఎంపీడీవో టీ శ్రీనివాసరావు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి మణుగూరు మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమైనవి అని తొలిదశలో స్వతంత్ర పోరాటం లోనూ మలిదశలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడారని అలాగే తెలంగాణా పోరాటంలోనూ తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన మహా త్యాగశీలి అని కొనియాడారు. అలాంటి మహానుభావుడి సేవలను గుర్తు చేసుకోవాలని వారి త్యాగాల పరితమే మనం ఈరోజు అనుభవిస్తున్నామని అన్నారు.

తహసిల్దార్ రాఘవరెడ్డి మాట్లాడుతూ

కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగం గురించి మనం ఎంత చెప్పుకున్నా తక్కువే అని అన్నారు. తన పదవిని అలాగే ఇంటిని సైతం త్యాగం చేసిన మహానేత అని అన్నారు.నేటితరం పిల్లలకు ఆనాటి మహానుభావుల త్యాగాలను తెలియజేయాలని నేడు మనం ఈరోజు స్వేచ్ఛ వాయువును పిలుస్తున్నామంటే వారి పోరాట పట్టిమ, వారి ప్రాణ త్యాగాలే కారణమని అన్నారు. నేటి తరం పిల్లలు సైన్సు టెక్నాలజీ అంటూ చరిత్రను వదిలేస్తున్నారని చరిత్రను కూడా వాటితో సమానంగా చూడాలని అన్నారు. ఆనాడు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహానుభావులు ఎందరో త్యాగదనుల ఫలితమే మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నాం కాబట్టి వారు త్యాగాలను స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఏర్పాటుచేసిన పద్మశాలి సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సీఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమైనవి అని ఆనాడు తెలంగాణ రజాకారుల పరిపాలనలో ఉండేదని దేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణకు మాత్రం 13 నెలల తర్వాతనే స్వతంత్రం వచ్చిందని అన్నారు. తెలంగాణలో బ్రిటిష్ పరిపాలన లేదన్నారు తెలంగాణలో రజాకారుల పరిపాలనలో ఉండేదని అని అన్నారు. రజాకారుల పోరాటంలో అనేకమంది తెలంగాణ కోసం అమరులైనారని వారి ప్రాణ త్యాగలే నేడు మనం స్వేచ్ఛ వాయువులను పిలుస్తున్నామని అలాంటి చరిత్రలు కలిగిన మహానుభావులను మనం గుర్తు చేసుకోవాలని మన తర్వాత తరాలకు కూడా తెలియపరచాలని అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కుల సంఘాల నాయకులు, పార్టీల నాయకులు, పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మతోన్మాద కార్పోరేట్ శక్తులతో అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్



**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 27 :** నాడు సామ్రాజ్యవాదుల్ని భగత్ సింగ్ గడగడలాడించారని, నేడు మతోన్మాద, కార్పొరేట్ శక్తులు దేశాన్ని కబళిస్తున్నాయని యువత అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయ నంద్ కోరారు. భారత దేశాన్ని 200 సంవత్సరాలు పరిపాలించిన బ్రిటీష్ సామ్రాజ్యవాదుల్ని గడగడలాడించి వారి గుండెల్లో నిద్రించిన విప్లవ యోధుడు భగత్ సింగ్ యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. సత్తుపల్లిలో భగత్ సింగ్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన నిర్మాణ కమిటీ కన్వీనర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. అటువంటి మహోన్నత యోధుడు భగత్సింగ్ జయంతి వేడుకల్లో యువత పాల్గొనడం సంతోషకరం అన్నారు. రాజగురు, సుఖదేవ్ లను మనం స్మరించుకోవాలన్నారు.ఎంతో మంది త్యాగాలతో తెచ్చుకున్న స్వతంత్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం నేటి యువతపై ఉందన్నారు. ఆనాటి త్యాగదనుల పోరాటయోధుల జీవితాలను అధ్యయనం చేయాల్సిన అవసరం యువతకు ఉందన్నారు. దేశం కోసం, దేశ సౌభాగ్యం కోసం యువత ముందుండి పోరాడాలన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఆనాడు తెల్ల దొరల నుండి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్న మనం నేడు నల్ల దొరల దోపిడీ నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. భారతదేశంలో కార్పొరేట్ శక్తులు మతోన్మాదులు ఏకమై దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలకు పాల్పడుతున్నార న్నారు. మన దేశ లౌకికవాదాన్ని, సార్వభౌమత్వాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ దేశంలో కార్పోరేట్ శక్తులు సాగిస్తున్న ఆర్థిక అరాచకాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయటం సంతోషదాయకమన్నారు. ఆయన పుట్టినరోజునే దీన్ని ఏర్పాటుకు సన్నాహం చేయటం 2025 మార్చి 23న వర్ధంతి నాటికి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం జరుగుతుందన్నారు. విగ్రహ ప్రారంభోత్సవానికి అతిరథ మహారథులు రానున్నట్లు తెలిపారు. ఈ విగ్రహ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె చెన్నకేశవరావు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాస్ సత్తుపల్లి ప్రైవేట్ కాలేజీల అసోసియేషన్స్ అధ్యక్ష, కార్యదర్శులు జీవి లింగారెడ్డి, గాదే నరసింహారెడ్డి ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పసుపులేటి నాగేశ్వరరావు, నాయుడు వెంకటేశ్వరరావు%ఇ% సిపిఐ నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, తడికమళ్ళ యోబు %ఓ% మహిళా సమాఖ్య డివిజన్ నాయకులు ఎస్.కె రంజాన్ బి, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ రాంబాబు, పింగుల సామేలు, రజక సంఘం అధ్యక్షులు విరివాడ నాగభూషణం, యువజన సమాఖ్య సత్తుపల్లి డివిజన్ నాయకులు షేక్ హమీద్, బొంకూరి అజయ్, రమేష్, దొడ్డకుల గోపాల రావు, మానుకోట ప్రసాద్, టోపీ శీను, మారుతి బాబురావు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రజా క్షేత్రంలో పొంగులేటిని ఎదుర్కోలేకనే ఈడి దాడులు

## పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్



**పాల్వంచ సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** ప్రజా క్షేత్రంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ ఎదుర్కోలేకనే ఈడి రూపంలో మోడీ దాడి చేయించడం సిగ్గుచేటని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్ అన్నారు. ప్రజా నాయకుడు, పేదల పక్షపాతి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజాదారణ చూసి, దాడులు చేయించటం హెయమైన చర్య అన్నారు. కేంద్ర పెద్దలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ప్రజల నుంచి దూరం చేయడం సాధ్యతరం కాదని మచ్చలేని నాయకుడు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. గత పది ఏళ్ల నుంచి ఒక్క బిజెపి నాయకుని పై ఈడి దాడులు జరగలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజానాయకుల పై ఈడి దాడులు చేపించడం, అసత్య ఆరోపణలు చేయడం అలవాటుగా మారిందని, అందుకు ఉదాహరణ ఉద్యమ నాయకుడు జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ అని అన్నారు. ఎన్ని ఈడి దాడులు జరిగినా పొంగులేటి ప్రతిష్టకు భంగం కలగదని అన్నారు. ఈ అసత్య ఆరోపణల నుంచి కడిగిన ముత్యం లా పొంగులేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తున్న మోడీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

# నూతన మున్సిపాలిటీగా 'ఏదులాపురం'

## - ఈ మున్సిపాలిటీలో 12 గ్రామాలు విలీనం




**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 27:** ఖమ్మం జిల్లాలో నూతన మున్సిపాలిటీగా 'ఏదులాపురం' ను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నూతన మున్సిపాలిటీలో 12 గ్రామాలను విలీనం చేశారు. బారుగూడెం, గొల్ల గూడెం, ఏదులాపురం, చిన్న వెంకటగిరి, గుదిమల్ల, ముత్తగూడెం, పెద్ద తండా, రెడ్డిపల్లి (పల్లెగూడెం), పోలేపల్లి (పోలేపల్లి గ్రామపంచాయతీ లోని ఏడు కాలనీలు), గుర్రాలపాడు, మద్దులపల్లి, తెల్దార్ పల్లి గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేశారు.

ప్రస్తుతం మున్సిపాలిటీగా ఏర్పడిన విలీన గ్రామాల పరిధిలో 2011 సెన్సెస్ ప్రకారం 38,210 జనాభా ఉండగా, ప్రస్తుతం 58,647 జనాభా ఉంది. ఓటర్లు 43,574 మంది ఉన్నారు. స్క్వేర్ కిలోమీటర్ కు జనసాంద్రత 840.56 ఉన్నారు. నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీ పరిధిలోని గ్రామపంచాయతీల ఏరియా 69.71 స్క్వేర్ కిలోమీటర్స్ లో విస్తరించి ఉంది. ప్రాపర్టీ టాక్స్ డిమాండ్ 58344529 లక్షలు గా నిర్ణయించారు. ఈ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 18937 గృహాలు ఉన్నాయి. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు 4849 ఉన్నాయి. వందరోజుల పని వినియోగించుకున్న కుటుంబాలు ఒకటిగా నిర్ధారించారు. వ్యవసాయ రంగంలో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారు 435 మంది ఉన్నారు. వ్యవసాయేతర రంగాలలో 617.59 మంది ఉన్నారు. మున్సిపాలిటీలో విలీనమైన 12 గ్రామపంచాయతీల విస్తీర్ణం 17,2503. 07 ఎకరాలుగా అధికారులు నిర్ధారించారు. వ్యవసాయ భూముల విస్తీర్ణం 10,779 ఎకరాలు ఉండగా, అందులో 736.9 శాతం ఎకరాలు పంటలు పండించేందుకు యోగితగా ఉన్నట్టు తెలుస్తుంది. ఏదేమైనా నూతన మున్సిపాలిటీ ఏర్పాటు పట్ల మండల ప్రజల నుండి భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# భగత్ సింగ్ ఆశయాలు యువత ఆదర్శంగా తీసుకోవాలి

**ఎర్రుపాలెం ,నవభూమి, సెప్టెంబర్ 27:** దేశం కోసం యుక్త వయసులోనే ప్రాణత్యాగం చేసి ఉరితాడు ముద్దాడిన యోధుడు భగత్ సింగ్ అనిఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని మామునూరు గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి 117వ వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారత ప్రజాతంత్ర యువజన గ్రామ కమిటీని ఎన్ను కొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పన్నెండేళ్ల వయసులోనే జలియన్ వాలాబాగ్ దుర్ఘటన జరగగా ఆ సంఘటన ఆయన వ్యక్తిత్వంపై పెను ప్రభావం చూపిందిని అన్నారు. ఆ యుద్ధ భూమిని ముద్దాడి అక్కడ రక్తంతో తడిసిన ఆ మట్టిని తన పూజగదిలో పెట్టుకుని నిత్యం పూజించి బ్రిటిష్ వారిపై పగతీర్చు కునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాడనిగుర్తు చేశారు. భగత్ సింగ్ పేరు చెబితే శత్రువుల గుండెల్లో వణుకు పుట్టేదని భగత్ సింగ్ మాటలు తుపాకీ తూటాల కన్నా విలువైన వని ఆయన అన్నారు. నేటి యువతభగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



మామునూరు గ్రామ డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులుగా మా రాబత్తుల కృష్ణ,వేల్పుల స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దివ్వెల వీరాంజ నేయులు,కృష్ణ, రసూల్,కుమార్,సామెల్, బాబు,కిషోర్ తదితరులు పాల్గొన్నారు..

# కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాల సందర్శన

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి
- జనాభాను బట్టి యాష్ తరలించే బాధ్యత అప్పగిస్తాం







**పాల్వంచ సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ శుక్రవారం కేటిపిఎస్ అధికారులతో కలసి ఆయా గ్రామాలను సందర్శించారు. కేటీపీఎస్ కు చెందిన 5, 6, 7 దశల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా కలుషిత ప్రభావిత ప్రాంతాల లోని గిరిజన గ్రామాలలో కెటీపీఎస్ నుంచి వెలువడుతున్న బూడిద వల్ల కాలుష్యం అవుతున్న ప్రదేశాలను సందర్శించారు. పాల్వంచ లోని కేటీపీఎస్ కాలుష్య ప్రభావిత ప్రాంతాలైన కరకవాగు, పుల్లాయిగూడెం, పునుకుల, సూరారం గిరిజన గ్రామాలను సందర్శించి, కేటీపీఎస్ నుండి వెలువడుతున్న బూడిదని తరలించేందుకు దరఖాస్తు చేసుకున్న గ్రామస్తులతో బూడిద వలన గ్రామంలో ఏర్పడే కాలుష్య ప్రభావం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బూడిదను తరలించడానికి ఈ నాలుగు గ్రామాల ప్రజలు దరఖాస్తులు సమర్పించారని, ఐటిడిఏ అధికారులు, కేటీపీఎస్ అధికారులు, గ్రామస్తుల అనుభవం ఉన్న వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, కమిటీని ఏర్పాటు చేసి కమిటీ సభ్యుల ద్వారా ఎనిమిది మందిని ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి, జనాభా ప్రాతిపదికన యాష్ ను తరలించడానికి, పిటిషన్ దారుల సమక్షంలో సొసైటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, అది కూడా సొసైటీ సభ్యులు అధికారుల సమక్షంలో నిర్ణయం తీసుకున్న తర్వాతనే యాష్ ను తరలించే బాధ్యతను అప్పగిస్తామన్నారు. దరఖాస్తులు చేసుకున్న గిరిజనులు తప్పకుండా అనుభవం ఉన్న వారిని ఎంచుకొని, త్వరలో ఏర్పాటు చేసే సమావేశానికి రావాలని, అందరి సమక్షంలో సొసైటీ సభ్యులలో ఒకరిని చైర్మన్ గా ఎన్నుకొని జాయింట్ ఎకౌంటు ఓపెన్ చేసి గ్రామం లోని జనాభాను బట్టి యాష్ తరలించే బాధ్యత అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కేటీపీఎస్ 5, 6దశల సీఈ ప్రభాకర్ రావు, కేటీపీఎస్ ఏడవ దశ సిఈ వెంకటేశ్వరరావు, చలపతిరావు, డీఈలు, ఏఈ లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం అందరూ ఆచరించాలి

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట సెప్టెంబర్ 27 నవభూమి:** ఇటీవల భారీ వర్షాలకు నష్టపోయిన వరద బాధితుల సహాయం కొరకు మూర్తజా కళాబృందం సాంస్కృతిక కళా ప్రదర్శన చేస్తూ విరాళాలు సేకరిస్తున్న సందర్భంగా ఆ బృందాన్ని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ మూర్తజా బృందానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వరద బాధితులను ఆదుకోవడానికి తన రెండు నెలల జీతం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించానని, అలాగే మరొక నెల జీతం అశ్వారావుపేట నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు ట్రీట్మెంట్ కోసం ఉపయోగిస్తానని తెలిపారు. అలాగే ప్లే బ్యాక్ టు సొసైటీ అనే నినాదం అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆచరించాలని ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కళా ప్రదర్శనలో పాల్గొని పచ్చ జెండా



ఊపి సహాయ కార్యక్రమ వాహనాన్ని ప్రారంభించారు.

## అధైర్య పడకండి..అండగా ఉంటా..

## మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబరు 27-** తిరుమలయపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్నను వారి స్వగ్రామం జల్లేపల్లి లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పరమార్శించి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పారు. అధికార పార్టీ నాయకులు పోలీసులపై ఒత్తిడి చేసి కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇలాంటి సంస్కృతి మంచిది కాదని పోలీసులు తమ విధులు న్యాయబద్ధంగా నిర్వహించాలని అధికారం ఈరోజు ఉంటది రేపటి రోజున మా పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు అధికారులు తప్పకుండా గుర్తుంటారని అన్నారు పాలేరు నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు ఎలాంటి భయాందోళనకు గురి కావద్దని తాను అండగా ఉంటానని ఏ అవసరం వచ్చినా అర్ధరాత్రి అయినా ఫోన్ చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పాలేరు నియోజకవర్గ ప్రజలందరికీ రాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని అధికార పార్టీ నాయకులు గుర్తించాలని ప్రతిపక్ష పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరించొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షుడు వీరయ్య, చావా వేణు, ఆర్మీ రవి, కొప్పుల ఉపేందర్ రెడ్డి రంగాపురం బాలకృష్ణ గౌడ్ బోడ మంచా నాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చరిత్ర పట్ల విద్యార్థినులకు అవగాహన ఉండాలి

### జెడ్పీ సిఇఓ దీక్ష రైనా, విజ్ఞాన యాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరం.

### జెడ్పీ సిఇఓ

**ఖమ్మం/నేలకొండపల్లి, నవభూమి,సెప్టెంబర్ 27:** విద్యార్థులకు చరిత్ర పట్ల అవగాహన ఉండాలని, ఇందుకై విజ్ఞాన, విహార యాత్రలు చేపట్టాలని జెడ్పి సిఇఓ దీక్ష రైనా అన్నారు. శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని నేలకొండపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు విజ్ఞాన యాత్రలో భాగంగా నేలకొండపల్లి బౌద్ధ స్థూప సందర్శన చేశారు. జిల్లా పర్యాటక అధికారి బి. సుమన్ చక్రవర్తి బౌద్ధ స్థూపం చరిత్ర, దాని విశేషాలు సమగ్రంగా విద్యార్థినులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పి సిఇఓ చరిత్ర పట్ల అవగాహనతోనే అభివృద్ధి సాకారమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాటలను వక్రీకరించడం తగదు

■ మాల రాష్ట్ర నాయకులు గుంతేటి వీరభద్రం



**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 27-** ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాల మహారాజ్ కానీ, మనువాద మంద బుద్ధితో చెబుతున్నట్టు కాదు. నాగరాజు గారి మాటలు వక్రీకరించవద్దు హైదరాబాదులో జరిగిన మాల ఉద్యోగ సదస్సులో మహారాజు మాట్లాడిన మాటలు ఎవరిని వక్రీకరించిట్టు లేవని అన్నారు మాదిగలు మంచి మనసుతో చదువుకోవాలిగాని కించపరిచినట్టుగా మాట్లాడటం వారికి తగదు . క్రితంలో వర్గీకరణ చల్లదని సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చినప్పుడు మాదిగలు 20 సంవత్సరాల నుండి వర్గీకరణ ముసుగులో మాలల మీద మాదిగలు ఎన్నో అవాకులు చవాకులు పలికినారు మీకు ఈ రోజు సుప్రీమ్ కోర్టు అనుకూలంగా ఇచ్చిన తీర్పును న్యాయమన్నారు వర్గీకరణ చెల్లదని ఆ రోజు తీర్పుఇస్తే చట్టపరంగా అనేక పోరాటాలు చేసినారు మీకు మాలలు ఎక్కడ అడ్డు రాలేదు కానీ ఈరోజు వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు మాట్లాడితే మాపైన దుర్భాషలాడుతున్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడకూడదని ఆరోజు మీకు తెలియదా? ఈరోజు సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా మాలలు మాట్లాడుతుంటే నోటికి వచ్చినట్టు మాట్లాడటం అసభ్య కర పదాలు వాడటం మీకు ఎట్లా కరెక్ట్ అనుకుంటున్నారు ఆరోజు మీరు వ్యతిరేకంగా మాట్లాడితే కరెక్టు ఈరోజు మేము వ్యతిరేకిస్తే తప్పా ? నాగరాజు గారు మాట్లాడింది కుల గణన జరిగిన తర్వాతనే వర్గీకరణ చేయాల అన్నారు గానీ మాదిగలను ఎక్కడ దూషించి ద్వేశంగా మాట్లాడింది లేదు. ఇప్పటికైనా రెండు కులాల మధ్య ఘర్షణ వాతావరణం లేకుండా సోదర భావంతో ఉండేటట్లుగా ప్రయత్నించాలని గాని మనువాద బుద్ధితో మాట్లాడవద్దని అంబేద్కర్ వాదులుగా మాట్లాడాలని మాలలను మనువాదులుగా అనొద్దని అంబేద్కర్ వాదులుగా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఈ ప్రెస్ మీట్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ అధ్యక్షతన జరిగింది అనంతరం మాల మహానాడు గౌరవ సలహాలు గుంతెటి వీరభద్రయ్య లింగాల రవికుమార్ గులగట్టు ఎల్లయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు దామల్ల సత్యం చిలకబత్తిని కనకయ్య స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఉపాధ్యక్షులు కొరివి భాస్కర్ ఎర్ర గంగాధర్ గొట్టేముక్కల శ్రీను కామల్ల కనకరత్నం మీడియా కన్వీనర్ పాగా యోనా గూగులోత్ రవీందర్లతో పాటు తదితరులు ప్రెస్మీట్లో పాల్గొంటారు

## కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా

# సాధించిన ఘనత ఏఐటీయూసీదే

■ ప్రభుత్వ వేతన జీవో 22 అమలుకు ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నాం

■ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు:



**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాబాలవాట చెల్లింపును సాధించిన ఘనత ఏఐటీయూసీదేనని, లాబాలవాటాను హక్కుగా సాధించుకోవడం చారిత్రాత్మకమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని రైటర్ బస్తీలోని సింగరేణి సివిల్ డిపార్టుమెంట్ కార్యాలయాన్ని శుక్రవారం కూనంనేని సందర్శించి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ అనుబంధ సంఘం టీబీజీకేఎస్ కాంట్రాక్టు కార్మికులను నిర్లక్ష్యం చేసిందని, కార్మికులు శ్రమదోపిడీకి గురి అవుతున్న నోరు మెదపలేదన్నారు. కార్మికులు కష్టించి సాధించిపెట్టిన సొమ్మును ఖాజేయడమే తప్ప కార్మికుల సంక్షేమాన్ని ఆ పార్టీ, యూనియన్ పట్టించుకోలేదని, ఫలితంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై వత్తిడి తెచ్చిన ఫలితంగానే లాభాలవాటా అమల్లోకి వచ్చిందని, ప్రభుత్వం విడుదల చేసిన కాంట్రాక్టు కార్మికుల వేతన జీవో 22ను సింగరేణిలో అమలు చేసేవిధంగా పాలకులపై వత్తిడి తెస్తున్నామన్నారు. వేతనాల చెల్లింపుతోనే సరిపెట్టుకోకుండా సింగరేణి యాజమాన్యం కార్మికులకు చట్టబద్దంగా రావాల్సిన హక్కులను అమలు చేయాలని, ఖాళీ క్వర్టర్లు, సింగరేణి ఖాళీ స్థలాలను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించి గృహవసతి కల్పించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టు కార్మికుల కుటుంబాల సభ్యులకు సింగరేణి వైద్యశాలల్లో ఉచిత వైద్యం అందించాలని యాజమాన్యానికి కూనంనేని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సివిల్ విభాగం అధికారులు పి.రాజశేఖర్, కరుణాకర్ రెడ్డి, సిహెచ్ సాంబశివరావు, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు ఎస్ వి రమణమూర్తి, కిష్టాఫర్, ఎర్రగాని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవం







**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి జిల్లా బ్యూరో:** అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ వారు వరప్రసాద్, నరేష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన వారోత్సవాలలో భాగంగా కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్ నుండి బస్టాండ్ వరకు తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్, వివిధ ఆర్గనైజేషన్ ల తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న సీనియర్ సిటిజన్స్ అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సహాయం చేయాలని, ఉచితంగా వైద్య సేవలు, బస్సులు, రైల్వే లలో యాభై శాతం రాయితీ ఇవ్వాలని, లక్షా యాభై వేల రూపాయల లోపు ఆదాయం వున్న సీనియర్ సిటిజన్స్ కు ఆసరా పెన్షన్ లు మంజూరు చేయాలని కోరారు. ఈ అసోసియేషన్ సభ్యులు సురేష్ కుమార్, టి. పాండురంగారావు, శివరామక్రిష్ణ, డాక్టర్ బత్తుల కృష్ణయ్య, ధర్మారావు, మైనేని నాగేశ్వరరావు, మోహన్ లాల్ కేశవరావు, కామేశ్వరరావు, జోసెఫ్, రాజేంద్రప్రసాద్, గురుమూర్తి, కేశవర్ధన్ నసీరుల్లా, అంజనానందం, తోట సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో నేతను పరామర్శించిన నాయకులు

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 27–** ఖమ్మం నగరంలోని లక్ష్మీ మాధవ డాక్టర్ విమల హాస్పిటల్ లో గత వారం రోజులుగా వైరల్ ఫీవర్ తో బాధపడుతూ చికిత్స పొందుతున్న టీఎన్జీవో జిల్లా నాయకులు జమ్మి జైపాల్ ను గురువారం ఖమ్మం జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీను ఉపాధ్యక్షులు కరాటే వేణు ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు పరామర్శించారు. టీఎన్జీవో నాయకులు గంగవరపు బాలకృష్ణ జయపా ల్ ను పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి వైద్యం అందించాలని డాక్టర్ విమలకు సూచించారు.





# కల్తీ, బ్లాక్ మార్కెటింగ్, ప్రజల ఆరోగ్యానికి చేటు

### ■ సమాజంలో అశాంతి: షేక్ అబ్దుల్ బాసిత్

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కల్తీ, బ్లాక్ మార్కెటింగ్, ప్రజల ఆరోగ్యాన్ని పాడు చేసి. సమాజంలో అశాంతి అలజడులను సృష్టించే మద్యం అశ్లీల సినిమాల వ్యాపారం చేయడం మహా పాపం అని , ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం,తెలిపారని జమాతే ఇస్లామీ హింద్, రుద్రం పూర్, రామవరం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా రామవరం మున్సిపాలిటీలోని సుభాష్ చంద్రబోస్ నగర్, లోని మస్జిద్ ఏ అలి లో షేక్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ వ్యాపారం ధర్మ సమ్మతమైన ఉపాధి మార్గం అని, నీజాయితి పరులైన వ్యాపారులు, రేపు ప్రళయ దినాన తనతో పాటు స్వర్గంలో ఉంటారని, కొలతల్లో తూనికలలో దండి కొట్టరాదని హెచ్చరించాడని ప్రవక్త ముహమ్మద్ తెలిపారు. కానీ శాశ్వతం కాని ఈ జీవితంలో ధన సంపాదనే ధ్యేయంగా నేడు పసిపిల్లల ఆహారం మొదలు ప్రతిది కల్తీ చేస్తున్నారని, తద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఇది సరికాదని అన్నారు. తన మాటల ద్వారా కానీ చేతల ద్వారా తోటి వారిని బాధ పెట్టరాదని, సాటి వారి కష్టాలను దూరం చేస్తే దైవం మీ కష్టాలు దూరం చేస్తాడని ప్రవక్త ముహమ్మద్ తెలిపిన. బోధనలు



ఆచరించిడమే ఆయన మీద గౌరవం ప్రేమకు చిహ్నాలు అని తెలిపారు. ప్రజల ఆరోగ్యం తో ఆటలాడి, వారి ఆరోగ్యాన్ని పాడు చేసి, సమాజం లో అశాంతి అలజడులు సృష్టించే వారు ఎంతటి వారైనా కఠినం గా శిక్షించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మస్జిద్ అద్యక్షుడు బాబా, సెక్రటరీ మస్తాన్, సభ్యులు ఇర్ఫాన్, మౌలానా రహ్మతుల్లాహ్, జావీద్ , జన్నత్ హూసైన్, అఫనాన్ పాల్గొన్నారు.

# సెర్ఫ్ వీవోఏల వేతనాలు పెంచాలి

### ■ ప్రభుత్వానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు విజ్ఞప్తి

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రములో సెర్ఫ్ పనిచేస్తున్న విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ( వి ఓ ఏ )లు సుమారు 18 వేల మంది గ్రామాల్లో స్వయం సహాయక గ్రూప్ లు అభివృద్ధి కోసం 20 ఏళ్లుగా నిరంతరం కృషి చేస్తున్న కేవలం రూ.5 వేలు వేతనం ఇవ్వటం దురదృష్ట కరం అని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం చుంచుపల్లి రజబలి భవన్ లో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ములుగు. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల స్థాయి వీవోఏ ల సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాల్లో పొదుపు సంఘాల అభివృద్ధి కి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ను ముందుకు తీసుకోని వెళ్లే వీవోఏ లు శ్రమ దోపిడీ కి గురి అవుతున్నారు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వీఓఏ లు ఎదుర్కొనే సమస్యలు పదోన్నతి కల్పించి ఏపీఎం,సిసి లుగా. అకౌంట్స్ విభాగం లో నియమించాలి, కనీస వేతనం రూ.26 వేలు, పియఫ్, బీమా, హెల్త్ కార్డు, ప్రతినెల వేతనం వీఓఏ అకౌంట్ లోకి వచ్చే లా కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వీవోఏ లు వినతిపత్రం ను అందించారు. ఈ



కార్యక్రమం లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగ్ నర్సింహారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి తోట రామ ఆంజనేయులు,వాసిరెడ్డి మురళి, వేల్పుల మల్లికార్జున్, ఎం. డి.యూసుఫ్,వేము రాంబాబు, వీఓఏ ల జిల్లా అధ్యక్షులు దాసం కనక లక్ష్మి, దుర్గ, జున్ను సత్యనారాయణ. శ్రీలత, నాగమని, సీత, నాగేశ్వరరావు, సఫియా, నిర్మల, విజయ్. తదితరులు పాల్గొన్నారు.

# సీతకు అండగా నేస్తం వెల్ఫేర్ ఛారిటబుల్ ట్రస్ట్

### ■ విద్యకు వైద్యానికి సహకారి నేస్తం ట్రస్ట్

**బూర్గంపాడు సెప్టెంబర్ 27 నవభూమి:** మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోంపల్లి గ్రామానికి చెందిన మేడిజర్ల సీత కి రూ.8000 ల అర్ధిక సహాయం అందించడం జరిగింది. ఈమె భర్త సమ్మయ్య రెండు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో మృతి చెందాడు. ఈమెకు ఇద్దరూ కుమారులు నవీన్ 22 సంవత్సరాల వికాస్, 19 సంవత్సరాలు వున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో తండ్రి చనిపోవడం వలన కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా వున్నందున పెద్ద కొడుకు నవీన్ చదువు ఆపేసి సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ తల్లి సీత కి ఆసరాగా వున్నాడు.ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా కానీ కనీసం చిన్న కొడుకు నైన చదివించాలని, చదువుతోనైన వాళ్ళ తలరాత మారుతుందని ఉద్ధేశ్యంతో డిగ్రీ చదివిస్తుంది.కూలీ పని కి వెళ్తే కానీ పూట కూడా గడవని పరిస్థితి వారిది, అలాంటి పరిస్థితుల్లో గత 8 నెలల నుండి సీత ని కూడా క్యాన్సర్ మహమ్మారి పట్టి పీడిస్తుంది. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా హైదరాబాద్ లో వైద్యం చేయించుకుంటనప్పటికీ అనారోగ్యంతో బాధపడుతూ కూలీ పనులకు వెళ్ళకపోవడంతో కుటుంబ పోషణ, వైద్య ఖర్చులకు కూడా ఆర్దికంగా ఇబ్బంది పడుతున్నారు. తమకు వున్నా చిన్నపాటి పూరీ గుడిసె కూడా వర్షాలకు దెబ్బతినడంతో వుండటానికి ఇల్లు కూడా లేక దాతలు సహాయం చేయగలరని వేడుకుంటుంది. వీరి కుటుంబ దయనీయ పరిస్థితి మా నేస్తం ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ 8,000 ల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండా రెడ్డి మాట్లాడుతూ భర్త సమ్మయ్య క్యాన్సర్ వ్యాధితో చనిపోయిన బాధను దిగమింగుకుని కనీసం ఒక్క కొడుకు కైన మంచి భవిష్యత్ ని



అందించాలని, తను చదువుకోక పోయినప్పటికీ చదువు విలువ తెలిసి పేదరికం ను జయించాలంటే చదువే మార్గమని చిన్న కొడుకును చదివిస్తుంది. అలాంటి తరుణంలో వీరికి వున్నా కష్టాలు చాలవు అన్నట్లుగా సీత కు కూడా క్యాన్సర్ సోకడం, వుండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బంది పడుతున్నా వీళ్ళ దయనీయ పరిస్థితి హృదయ విదారకంగా వుందని అందుకే ఆపదలో ఉన్న వారికి కనీసం మా వంతు చిన్న సహాయం అయిన అందించాలని ఉద్ధేశ్యంతో నేస్తం ట్రస్ట్ తరుపున రూ 8,000 ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని చెప్పడం జరిగింది. ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నా వీరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, సభ్యులు అవుల నాగార్జున,జింకల రాంగోపాల్ రెడ్డి, సంకా సురేష్, డి బాల నారాయణరెడ్డి,స్థానిక గ్రామస్తులు బర్ల ప్రభాకర్ మరియు పొందు శ్రీను పాల్గొన్నారు.

# పిఆర్‌టి యు మండల కమిటీ అధ్యక్షుడుగా రమేష్






**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 27:** పి ఆర్ టి యు గార్ల మండల కమిటీ అధ్యక్షుడుగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు చింత నిప్పు రమేష్ ఏకగ్రీవంగా రెండోవ సారి ఎన్నికైయ్యారు. శుక్రవారం గార్లలో జరిగిన సమావేశంలో రమేష్ తో పాటు సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ మహమూద్ అలీ, అసోసియేట్ అధ్యక్షుడు గా భూక్యా రమేష్, మహిళా ఉపాధ్యక్షురాలిగా మంజుల, మహిళా కార్య దర్శి గా ప్రశాంతి కుమారి, జిల్లా కార్యదర్శుగా నాగేశ్వరరావు, సంపత్ కుమార్ చార్యులు, ఉపాధ్యక్షులు గా వెంకటేశ్వర్లు, వేణు, జయరాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన 25 ఉత్తర్వులు అసంబద్ధంగా ఉందని తక్షణమే ఉత్తర్వులను నిలుపుదల చేయాలని, పెండింగ్లో ఉన్న డి ఏ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రపంచ సాహితీ సదస్సుకు ప్రభాకరాచార్యులు



**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 27 నవభూమి:** వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా,ఆంధ్ర కళావేదిక ఖతార్ సంయుక్త ఆధ్వర్యంలో ఖతార్ దేశంలోని దోహా నగరంలో నిర్వహిస్తున్న 9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సుకు అశ్వారావుపేటకు చెందిన సాహితీవేత్త,సి.నా.రె అవార్డు గ్రహీత డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు ఎంపిక అయ్యారు. ఈమేరకు సదస్సు సంచాలకులు రాధిక మంగిపూడి నుండి సమాచారాన్ని అందుకున్నారు. నవంబర్ 22,23 తేదీలలో దోహాలోని యం.ఐ.ఇ,యస్.పి.పి యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగే ఈ సదస్సులో తెలుగు సాహితీవనంలో వ్యంజకాలు అను అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు. దేశ విదేశాల నుండి సాహితీవేత్తలు హాజరయ్యే ప్రతిష్టాత్మకమైన ఈ సదస్సులో అశ్వారావుపేట వాసికి అవకాశం రావడం పట్ల ఉపాధ్యాయులు, సి.ఆర్.పిలు, సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ హరిహర హోటల్లో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నుండి ప్రవీణ్, మసూద్, ఇమ్రాన్, నవతన్ తదితరులు పాల్గొన్నారు

# 2008 డీఎస్సీ అభ్యర్థులను రెగ్యులర్ పోస్టుల్లో నియమించాలి

- **అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రేగళ్ల శేషు డిమాండ్**



2008 డీఎస్సీ సెలెక్టెడ్ అభ్యర్థులను కాంట్రాక్ట్ పద్ధతిలో కాకుండా రెగ్యులర్ పోస్ట్ లో నియమించాలని డీఎస్సీ 2008 మెరిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగల్ల శేషు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శుక్రవారం ఏనుకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2008 డీఎస్సీ సెలెక్టెడ్ అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1200 మందిఉన్నారన్నారు. 15 సంవత్సరాల న్యాయపోరాటం తర్వాత ముఖ్యమంత్రి క్యాబినెట్ సబ్ కమిటీ నియమించి మా సమస్యల పరిష్కారం దిశగా వెళ్లడం సంతోషకరమన్నారు. 2008 డీఎస్సీలో సెలెక్ట్ అయి 15 సంవత్సరాల తరువాత మాకుపోస్టింగ్ ఇచ్చే క్రమంలో మేము ఇప్పటికే ఆర్థికంగా, సర్వీస్ పరంగా సమాజంలో నిరుద్యోగులుగా ఎన్నో విధాలుగా నష్టపోయి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు క్యాబినెట్ సబ్ కమిటీ. హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి జరిగిన నష్టాన్ని పరిగణలోకి తీసుకొని రెగ్యులర్ పోస్టులో నియామకం చేయాలని కోరారు. కాంట్రాక్టు పద్ధతిలో బేసిక్ పే మరియు డిఏ చెల్లిస్తామని చెప్పటం మాకు సంపూర్ణ న్యాయం జరిగినట్టు కాదన్నారు . మా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ అనంతరం ప్రభుత్వం ఇప్పటివరకు జరిగిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని ఎస్జిటి ఉపాధ్యాయులకు వర్తించే బేసిక్ పే తో కూడిన అన్ని రకాల అలవెన్సులు ఇతర సెలవుల సదుపాయాలను కల్పించి రెగ్యులర్ ఉపాధ్యాయులుగా నియామక పత్రాలు అందించాలన్నారు. ఇప్పటివరకు జరిగిన అన్యాయాన్ని , నష్టాన్ని గుర్తించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం

- **జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**
- **100 కోట్లతో అభివృద్ధి శాసనసభ్యులు జారే ఆదినారాయణ**







**చంద్రుగొండ సెప్టెంబర్ 27 నవభూమి:** ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకై అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బెండలపాడు గ్రామం కనిగిరి గుట్టలకు బస్సు యాత్రను జెండా ఊపి ప్రారంభిం చి కనిగిరి గుట్టలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంపద అని వీక్షించడానికి వెళ్లిన యువత ప్లాస్టిక్ బాటిల్లు చెత్త అలాంటివి వేయకుండా జాగ్రత్త తీసుకోవాలని మన సంపద మనమే పరిరక్షించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ విద్యార్థులతో చంద్రుగొండ మండలం బెండాలపాడు. అటవీ ప్రాంతంలో పురాతన వీరభద్ర స్వామి దేవాలయం హస్తాల వీరన్న దేవాలయం కనిగిరి గుట్టల ప్రాంతాన్ని విహారయాత్ర ద్వారా సందర్శించి స్థానిక పెద్దల ద్వారా ఆ ప్రాంతం యొక్క విశిష్టతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు జారె ఆదినారాయణ. మాట్లాడుతూ పురాతన దేవాలయాల అభివృద్ధికి కనిగిరి గుట్టలను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దటానికి ప్రభుత్వం ద్వారా 100 కోట్ల రూపాయలతో పూర్వ వైభవం తీసుకొస్తాము అని తెలిపారు. అలాగే నియోజకవర్గంలోని పురాతన ఆలయాల పూర్వ వైభవం కోసం ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు సమీకరించి అభివృద్ధి చేస్తానని తెలిపారు. అదే గ్రామంలో బ్యాంబో క్లస్టర్ ను సందర్శించి వెదురు కర్రతో తయారు చేస్తున్న పలు రకాల వస్తువులను పరిశీలించి హస్తకళల నైపుణ్యాన్ని మరింత మెరుగుపరిచి మరి కొంతమందికి ఉపాధి అవకాశం కలిగేలా కృషి చేస్తానన్నారు అలాగే క్లస్టర్ లో తయారు చేస్తున్న వస్తువులకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ వచ్చే విధంగా సంబంధిత అధికారులను కలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పలు శాఖల అధికారులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు





**రుద్రంపూర్ సెప్టెంబర్ 27 నవభూమి:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము నందు స్వర్గీయులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడకను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడని అలాగే స్వాతంత్ర ఉద్యమాలలో నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడా తృణపాయంగా వదిలేసి నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, రాష్ట్ర చేనేత సహకారం రంగానికి కూడా చేశారని తెలియజేశారు. 96 సంవత్సరాల వయసులో కూడా చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తెలంగాణ కోసం దీక్ష చేశారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం కొరకు వారు అహర్నిశలు కృషి చేశారని అనేక సమ్మెలలో కూడా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏఐటియుసి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా, కే. రాములు, ఐఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ ఏ ఉపేంద్ర బాబు, ఎజిఎం(ఫైనాన్స్) కే హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం వెంకటేశ్వరరావు, ఎన్విరాన్మెంట్ ఎస్.ఓ.ఎం టి.సత్యనారాయణ, డివై. పిఎం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం. మురళి, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌరియా, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు కే.సౌజన్య, సిహెచ్ సాగర్ మరియు జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# రూ.4.70కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

- ముస్సిపాలిటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా
- ప్రజల మౌలిక వసతుల కల్పనే లక్ష్యం





**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి వాటి పరిస్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 6 నుంచి 12వార్డుల్లో రూ.4.70కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సిసి రోడ్లు, డ్రైన్లు, పార్కుల నిర్మాణపనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం శంకుస్థాపన చేసి ఇప్పటికే పూర్తయిన పనులకు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్బంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గడిచిన పదినెలల కాలంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత రోడ్లు, పారిశుధ్య సమస్య పరిస్కారానికి డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణపనులు శరవేంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణ ప్రజల ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామని తెలిపారు. త్వరలో మంజూరు కానున్న ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు అందించి గృహ వసతి కల్పిస్తామని తెలిపారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. మరో 4.30కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు జరుగుతాయని కూనంనేని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతామహాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, కమిషనర్ శేషాంజన్ స్వామి, ఇరిగేషన్ డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, మునిగడప పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# 29న మద్దులపల్లి మార్కెట్ పాలకవర్గం ప్రమాణస్వీకారం



**ఖమ్మం రూరల్, నవభూమి, సెప్టెంబర్ 27:** ఈనెల 29వ తేదీన మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు తెలిపారు. శుక్రవారం మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాణ స్వీకారానికి మంత్రి తుమ్మల నాగేశ్వర హాజరవుతున్నారని, కార్యక్రమానికి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో కాంగ్రెస్ రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, ఖమ్మం జిల్లా నాయకులు మద్ది మల్లా రెడ్డి, పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్, రూరల్ మండల నాయకులు బోడ వెంకన్న, గోనె భుజంగ రెడ్డి, చింతమళ్ళ రవికుమార్, కందుకూరు వెంకట్ నారాయణ, అంబటి సుబ్బారావు, వంగూరి రవి, రామయ్య, పొన్నెకంటి యాకూబ్, కొంపెల్లి మహేష్, హరి, చంద్రగిరి నగేష్, కిషోర్, సంగాణి వెంకటేష్, ఎన్ పి చారి, శేష్ రెడ్డి పాల్గొన్నారు.

# ఇల్లెందు ఎంఈఓ టివిఆర్ఎన్ స్వామి బాధ్యతలు స్వీకరణ - ఘనంగా సన్మానం

## స్వామి ఆధ్వర్యంలో విద్యాశాఖకు వెలుగులు






**ఇల్లెందు టౌన్ సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మండల నూతన విద్యాశాఖ అధికారిగా స్థానిక మెయిన్ రోడ్ హైస్కూల్ సీనియర్ ప్రధానోపాధ్యాయులు టివిఆర్ఎన్ స్వామి శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. స్వామి కి ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. ఇల్లెందు వాస్తవ్యులైన స్వామి స్థానిక జెబిఎస్, మెయిన్ రోడ్ హైస్కూల్ లలో సుధీర్ఘ కాలంగా పనిచేసి పట్టణంలో ప్రతి ఒక్కరికీ సుపరిచితులు. తాను పనిచేసిన చోటల్లా ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. కాగా సుధీర్ఘ కాలం పాటు ఇల్లెందు ఎంఈఓ గా పనిచేసి ఏజెన్సీ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన పిల్లి శ్రీనివాసరావు జూన్ 30వ తేదీన పదవీ విరమణ చేశారు. అనంతరం అశ్వారావుపేట ఎంఈఓ కృష్ణయ్య ఎంఈఓ గా భాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆలోచన చేసి ఇంచార్జ్ ల విద్యాధికారులకు స్వస్తి పలికి ప్రతి మండలానికి ఒక ఎంఈఓ ను నియమించడంతో ఇల్లెందు మండల ఎంఈఓ బాధ్యతలను స్వామి స్వీకరించారు. భాధ్యతలు స్వీకరించిన తొలి రోజే ఎంఈఓ స్వామి నాలుగు కాంప్లెక్స్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు డివిజన్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఈఓ స్వామి ని తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జవహర్ వెంకటస్వామి, సరస్వతి నామా సుధాకర్, మాంటిస్సోరి హైస్కూల్ డాక్టర్ సుధాకర్, మార్గదర్శిని హైస్కూల్ డైరెక్టర్ లు అర్వపల్లి రాధాకృష్ణ, యాదగిరి రాంబాబు, ప్రియదర్శిని హైస్కూల్ మహేందర్, కాకతీయ హైస్కూల్ దండా రాం చందర్, మాస్టర్ మైండ్ హైస్కూల్ సర్వేశ్వరరావు, స్వాతి స్కూల్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల పునరావాసానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్లు త్వరితగతిన అందించేందుకు కార్యాచరణ
- స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు ద్వారా ఆర్థిక తోడ్పాటు
- వరద సహాయక చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ (డిఎస్ఎస్ఎస్కే) ఫాదర్‌లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం, నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 27:** వరద బాధితుల పునరావాసానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి వరద సహాయక పునరావాస చర్యలపై డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ, ఖమ్మం (డి.ఎస్.ఎస్.ఎస్.కే) ఫాదర్ లతో సమావేశం నిర్వహించారు. ఖమ్మంలో వచ్చిన వరదల నేపథ్యంలో డి.ఎస్.ఎస్.ఎస్.కే సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వరద సహాయక చర్యల వివరాలను కలెక్టర్ కు వివరించారు. వరదల నేపథ్యంలో ఇంకా చేయాల్సిన పనులు, సహాయం ఏమైనా ఉంటే తెలియజేయాలని డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల పునరుద్ధరణకు జిల్లా అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా, వేగవంతంగా పూర్తి చేశాయని అన్నారు. గంటల వ్యవధిలో కుంభవృష్టి వర్షం వల్ల మున్నేరు నదికి గతంలో ఎన్నడూ లేనంతగా భారీగా వరదలు వచ్చాయని, తక్కువ నష్టాలతో అధిగమించామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆర్థికంగా నిలబెట్టే దిశగా పునరావాస చర్యలు చర్యలు తీసుకుంటామని, దీనికి డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ సహకారం అవసరమని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో దాదాపు 10 వేలకు పైగా కుటుంబాలకు వరదల వల్ల నష్టం జరిగిందని, ముందస్తుగా బాధితులకు అవసరమైన విద్యా , రెవెన్యూ మొదలగు సర్టిఫికెట్లు అందేలా చర్యలు చేపట్టామని అన్నారు. వరద బాధితులకు ఉపాధి కల్పనకు వివిధ ప్రభుత్వ పథకాలలో ప్రాధాన్యత కల్పిస్తూ స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు, చిన్న, చిన్న వ్యాపారాల నిర్వహణ వంటి అంశాలలో వరద బాధితులకు అవసరమైన శిక్షణ కల్పించేందుకు డి.ఎస్.ఎస్.ఎస్.కే. సొసైటీ సహకరించాలని, భవిష్యత్తులో వచ్చే వరదల వల్ల నష్టం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం డియోసెసన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ఫాదర్ సురేష్, ఖమ్మం మేత్రాసన గురువులు ఫాదర్ అమల్, ఫాదర్ సెల్విన్, ఫాదర్ తప్పేట శౌరీ, ఫాదర్ సుధాకర్, ఫాదర్ బత్తుల జయరాజు, ఫాదర్ ఐసక్, ఫాదర్ గోరంట్ల చార్లెస్, మదర్ థెరిస్సా సిస్టర్స్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి–** స్వాతంత్ర సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తొలి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడని అన్నారు. ఆయన తన ఇంటిని,ఆస్తులను దానం చేశారని, స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.

# ఐడిఓసిలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారులని, స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, అయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. 1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు.

# భగత్ సింగ్ కన్నకలను, అసమానతలు లేని సమ సమాజానికై పోరాడుదాం

**కుత్బుల్లాపూర్స్, సెప్టెంబర్ 27(నవభూమి ప్రతినిధి)** సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు . జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న పంజాబ్ రాష్ట్రంలో జన్మించడం జరిగిందని 13 ఏళ్ల వయసులోనే సహాయ నిరాకరణోద్యమం భగత్ సింగ్ పై ప్రభావం చూపించి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో..

# ఇల్లెందు ఏరియా ఆసుపత్రిలో ఈఎన్‌టి ఆపరేషన్ సక్సెస్

- డిసిహెచ్ డాక్టర్ రవిబాబుకు అభినందనల వెల్లువ
- రవిబాబు జిల్లా అధికారిగా కాకుండా డాక్టర్‌గా సేవలు
- అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య









**ఇల్లెందు టౌన్ సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** ఆయన ఒక స్పెషలిస్ట్ డాక్టర్, ప్రధానంగా జిల్లాలో టీవీ విపి పరిధిలో వైద్యశాలలు పూర్తిగా అభివృద్ధి చేయడంలో ఆయన కృషి ఎంతో ఉన్నది. అంతేకాకుండా ఆయన అధికారిగా కాకుండా స్వయంగా వైద్య సేవలు కూడా అందిస్తున్నారు. ఇదే క్రమంలో రెండు రోజుల క్రితం ఇల్లందులో ఈఎన్టీ సర్జరీ కూడా స్వయంగా చేశారు. ఇల్లందు వైద్యశాలలో మొట్టమొదటి సారిగా సర్జరీ చేయడంతో ఆ ప్రాంత ప్రజలు పేద ప్రజలు ఖమ్మం కొత్తగూడెం, హైదరాబాద్ వెళ్లి లక్షల ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోవాల్సిన అవసరం లేదని, మన దగ్గరలోనే భారీ ఎత్తున వైద్యశాల అందుబాటులో ఉండటం ఆనందంగా ఉన్నారు. ఈ ఎన్ టి సర్జరీ సేవలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ఇల్లందు ఏరియా హాస్పిటల్ నందు మొట్టమొదటిసారిగా అత్యాధునిక పరికరాలతో ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ చేయడం జరిగినది. గత 12 సంవత్సరములుగా ముక్కు దిబ్బడ శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతూ తరచూ తలనొప్పితో బాధపడుతున్న ఇల్లందు మున్సిపాలిటీ స్టేషన్ బస్తికి చెందిన అబ్దుల్ కలీం అనే పేషంట్ కి శుక్రవారం ఇల్లందు ఆసుపత్రి నందు డి సి హెచ్ ఎస్ ప్రముఖ ఈ ఎన్ టి వైద్యులు డాక్టర్ రవిబాబు, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ రవి, డాక్టర్ తేజస్విని ఆధ్వర్యంలో విజయవంతంగా ముక్కుకు సంబంధించిన ఆపరేషన్ చేయడం జరిగినది. ఆపరేషన్ తర్వాత పేషెంట్ పరిస్థితి నిలకడగా ఉంది. ఏజెన్సీ ఏరియా అయినా ఇల్లందులో అత్యాధునికమైన పరికరాలతో ఎండస్కోపీ ద్వారా ఖరీదైన ఆపరేషన్ను ప్రభుత్వ ఆసుపత్రి యందు స్వయంగా చేసిన డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు ను, ఇతర వైద్య బృందాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర టీవీ విపి కమిషనర్ అజయ్ కుమార్, కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందించారు.

# విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- కనిగిరి గుట్టల అభివృద్ధికి కృషి చేస్తా:ఎమ్మెల్యే జారే





**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** విద్యార్థులకు పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించి వాటి ప్రాముఖ్యత తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంచి పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని క్రీడా సంఘాల అసోసియేషన్ సెక్రటరీలు, క్రీడాకారులు, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి విద్యార్థులు ,జిల్లాస్థాయి యువజన ఉత్సవాలలో గెలుపొందిన యువ కళాకారులను చంద్రుగొండ మండలం బెండల పాడు అటవీ ప్రాంతం కనిగిరి గుట్టల విహారయాత్ర సందర్భంగా శు క్రవారం ఐ డి ఓ సి కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ విహారయాత్రలో రెండు బస్సుల్లో సుమారు 100 మందిన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత సమయం ఉన్నప్పుడు జిల్లాలోని ఉన్న పర్యాటక ప్రాంతాలకు ఎక్కువగా వెళ్లి వాటి యొక్క గొప్పతనాన్ని అందరికీ తెలియజేయడం ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని, అలాగే బెండలపాడు అటవీ ప్రాంతం మరియు కనిగిరి గుట్టల వంటి ప్రకృతి ప్రదేశాలకు వెళ్లి ఆహ్లాదకరంగా గడిపి ఆ ప్రాంతం యొక్క గొప్పతనం అందరికీ తెలియజేయాలని అదేవిధంగా అలాంటి ప్రదేశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉన్నదని అన్నారు.

అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ మండలం బెండలపాడు అటవీ ప్రాంత సందర్శనలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత, క్రీడాకారులతో కలిసి ఈ ప్రాంతాన్ని సందర్శించడం ఆనందంగా ఉన్నదని అన్నారు. ఈ జిల్లాలో పర్యాటక ప్రదేశాలను బాగా అభివృద్ధి చేసుకోవాలని ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకుని వచ్చి బెండలపాడు కనిగిరి గుట్టల ప్రాంతం ను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. యువత మరియు క్రీడాకారులకు అన్ని రకాలుగా సహాయ సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ బెండలపాడు అటవీ ప్రాంతం విహారయాత్రకు వెళ్లిన వారిలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఎం.పరందామా రెడ్డి, జిల్లా ప్లానింగ్ అధికారి మరియు చంద్రుగొండ స్పెషల్ ఆఫీసర్ కే. సంజీవ రావు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వనజ. %చీూా, చీజజ% కో–ఆర్డినేటర్ పూర్ణ చందర్, అథ్లెటిక్ సెక్రటరీ మహిదర్, బాక్సింగ్ సెక్రటరీ రమేష్, కరాటే సెక్రటరీ శ్రీధర్, హాకీ కోచ్ ఇమామ్, ఆర్చరి కోచ్ కళ్యాణ్, అథ్లెటిక్ కోచ్ నాగేందర్, క్రీడాకారులు, జూనియర్ కాలేజీ మరియు సోషల్ వెల్ఫేర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గార్లలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 27:** దివంగత విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గార్ల లో ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్లోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, అంబటి వీరాస్వామి, అలవాల రామకృష్ణ, నాగరాజు, నాగేశ్వరరావు, ప్రవీణ్, కోటయ్య, సాయి, నవీన్, రాము, శ్రీను, రాజేష్, అంజయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# హైలేవల్ వంతెన నిర్మాణానికి నిధులు కేటాయించాలి




**గార్ల, నవభూమి, సెప్టెంబర్ 27:** గార్ల పాకాల ఏటిపై హైలేవల్ వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని సిపిఐ పార్టీ చెక్ డ్యాం పై శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీ లను అమలు చేయాలని, ప్రతి వర్షాకాలంలో రాం పురం, మద్ది వంచ గ్రామ పంచాయతీల ప్రజలతో పాటు మహబూబాబాద్, కురవి, డోర్నకల్ మండలాల ప్రజలు రాకపోకలు సాగించ లేక పడుతున్న ఇబ్బందులను గుర్తించాలని డిమాండ్ చేశారు. గతంలో పాకాల ఏరు లోకి వస్తున్న వరదనీటి ప్రవాహం వల్ల పలువురు కొట్టు కొని పోయి మృతి చెందిన సంఘటనలున్నాయని, ప్రతి సార్వత్రిక ఎన్నికల్లో పాలకుల హామీ కే పరిమితమైందని, ప్రభుత్వం పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి హైలేవల్ వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, ధూపాటి జనార్ధన్, శ్రీనివాస్, బిచ్యా, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలి ఉద్యమ శిఖరం ఆచార్య లక్ష్మణ్ బాపూజీ

## 109వ జయంతి సందర్భంగా టియూఎఫ్ఐడిసి రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులు అర్పించిన చల్లా నరసింహ రెడ్డి, చైర్మన్ టియూఎఫ్ఐడిసి జిల్లా అధ్యక్షులు

**మహేశ్వరం నవభూమి ప్రతినిధి:** చల్లా నరసింహ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్రం కొరకే పరితపించిన ఉద్యమ శిఖరం,బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రధాత ప్రజాస్వామిక వాది, నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ నాయకుడు. ప్రత్యేక తెలంగాణ కోసం మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి గొప్ప యోధుడు కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసి అప్పటి నాయకులందరికీ ఎంతో స్పూర్తినిచ్చిన గొప్ప నాయకుడు ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించి, ప్రజా నాయకుడుగా పేరొందిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు

# కొత్తగూడెం ఎంఈవోగా డాక్టర్ ప్రభుదయాల్ బాధ్యతలు స్వీకరణ

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి జిల్లా బ్యూరో:** కొత్తగూడెం మండల నోడల్ అధికారి, రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్.ఎం డాక్టర్ ప్రభుదయాల్‌ను మండల విద్యాశాఖాధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఆయన శుక్రవారం భాధ్యతలు స్వీకరించారు. గతంలో 1998లో టేకులపల్లి మండల విద్యాశాఖాధికారిగా, మండల అభివృద్ధి అధికారిగా, సమర్థవంతంగా విధులను నిర్వహించి మండలాన్ని ఉన్నతశ్రేణిలో ఉంచి ఐఏఎస్ అధికారుల ప్రశంసలను పొందారు. 2011లో కొంతకాలం కొత్తగూడెం మండల విద్యాశాఖాకారిగా పనిచేసిన అనుభవం ఉంది. ఎక్కడ విధులు నిర్వహించిన సంస్థ పురోభివృద్ధికై కృషి చేయడం ఆయన నైజం. ప్రభుదయాల్ ఇటీవల రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా అందుకున్నారు.

హెచ్ ఎం లు చాలా మంది ఉంటారు! కానీ ప్రభు దయాల్ లాంటి వారు చాలా అరుదుగా ఉంటారని ఈ సందర్భంగా టీఎస్పిటీఎ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు యండి లాల్ మహమ్మద్ అన్నారు. (రాళ్లల్లో రత్నం లాంటివాళ్లు). తాను పనిచేసే ప్రతీ చోట, తన ప్రత్యేకతను నిరూపిస్తుంటారు. నేటి



సమాజానికి ఇటువంటి ఉపాధ్యాయులే అవసరం. అటువంటి వారు కొత్తగూడెం అర్బన్ ఎంఈవో గా వచ్చారంటే..? యూపిఎస్, పిఎస్ లలో మార్పు తప్పక తీసుకరావడంలో ఎటువంటి సందేహంలేదు. చక్కగా సమయానికి వెళ్లే ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, సమయానికి పాఠశాలకు వెళ్ళని, చదువు చెప్పని ఉపాధ్యాయులను సరి చేయడంలో మంచి నేర్పరి. ఇటువంటి మంచి నాయకత్వపు లక్షణాలు ఉన్న ప్రభు దయాల్ కొత్తగూడెం టౌన్ మండల విద్యాశాఖ అధికారిగా రావడం మన అదృష్టంగా భావించాలని ఆయన అన్నారు.

# లోప పోషణ నివారణకు చర్యలు తీసుకోవాలి

■ **కలెక్టర్ జితీష్ వి పాటిల్**

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** శుక్రవారం నాడు జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార కార్యక్రమంపై జిల్లా వైద్య ఆరోగ్య మరియు మహిళా శిశు సంక్షేమ శాఖకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ జితేష్ .వి .పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో లోప పోషణ నివారణకి వైద్య శాఖ సమన్వయంతో క్షేత్రస్థాయిలో మెరుగైన సేవలు అందించి పోషణ లోపం లేకుండా చూడాలని అందుకుగాను ప్రతినెల మొదటి వారంలో అంగనవాడి కేంద్ర పరిధిలో నమోదైన గర్భిణీలను, పిల్లల యొక్క ఎత్తు బరువులు త్రుచి వారి యొక్క ఆరోగ్య స్థితిగతిపై వైద్య శాఖ సమన్వయంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఉన్న అంగనవాడి టీచర్లు ఎప్పటికప్పుడు వారి యొక్క ఆరోగ్య పరిస్థితులపై కుటుంబ సభ్యులకు తెలియజేసి సాధారణ స్థితికి వచ్చే వరకు పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో పెరటి తోటలు ఏర్పాటు చేసి స్థానికంగా లభించే పౌష్టికాహారాలపై గ్రామస్థాయిలో అవగాహన పెంచి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని, విలేజ్ హెల్త్




శానిటేషన్ అండ్ న్యూట్రిషన్ డే రోజు వైద్య శాఖ సమన్వయంతో బరువులు ఎత్తులు క్రమం తప్పకుండా చూసి ఎన్ హెచ్ టి ఎస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని, గర్భిణీలకు ఎనీమియా వ్యాధి బారిన పడకుండా గర్భవతిగా ఉన్న సమయంలోనే పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ , జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, డి ఐ ఓ బాలాజీ, జిల్లాలోని మెడికల్ ఆఫీసర్లు ,సిడిపిఓలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది మరియు ఐటి కోఆర్డినేటర్ పాల్గొనడం జరిగింది.

# అక్టోబర్ 3 నుండి 9 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

■ **అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం సెప్టెంబర్ 27 నవభూమి ప్రతినిధి:** అక్టోబర్ 3 నుండి 9 వరకు జరగనున్న ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో ఓపెన్ ఇంటర్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ మూడు నుండి 9 వరకు థియరీ పరీక్షలు, 16 నుండి 23 వరకు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతిలో 596 మంది విద్యార్థులు, ఇంటర్ పరీక్షలకు 631 మంది, విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఓపెన్ పదవ తరగతి, ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఆయా మండలాలలోని ఓపెన్ ఇంటర్ ఓపెన్ 10వ తరగతి పరీక్షా కేంద్రాలను ఆయా మండలాల తహసీల్దార్లు విధిగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఫ్లైయింగ్ స్క్వాడ్ , సెట్టింగ్స్ స్క్వాడ్ ఏర్పాటు



చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీటి వసతి, టెంట్లు ఏర్పాటు చేయాలని, అధికారులను ఆదేశించారు. పరీక్షలు ప్రతి ఒకరోజు ఉదయం 9:00 నుంచి 12:00 వరకు మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు జరగనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు , జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు

# కొండా లక్ష్మణ్ బాపూజీని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలి

■ **నివాళులర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మాజీ కార్పొరేటర్ రంగారావులు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 27, (నవభూమి ప్రతినిధి) :** స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ని భావితరాలు ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండలో స్వాతంత్ర సమరయోధుడు రాజకీయవేత్త తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా మాజీ కార్పొరేటర్ రంగారావు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పూలమాల వేసి ఘనంగా



నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాంతం పోరాటం చేశారన్నారు. తెలంగాణ కోసం తను ఎనలేని పోరాటం చేశారని, పదవి నా..ప్రాంతమా అని ఎంచుకోవలసి వచ్చినప్పుడు తెలంగాణ వైపే నిలబడి తన పదవిని సైతం వదులుకున్నారన్నారు.